# తెలుగు ప్రశ్నపత్రము-2(ఎ) 40 మార్కులు

## PART-A-30

I- అవగాహన-ప్రతిస్పందన

1. కింది వాక్యాలను సంఘటనా వరుస క్రమంలో రాయండి?

అ) ఋష్యమూక పర్వతం నుంచి రామలక్ష్మణులను చూశాడు సుగ్రీవుడు.

ఆ) మిథిలానగరానికి చేరుకున్నారు విశ్వామిత్ర రామలక్ష్మణులు.

ఇ) శ్రీరాముడి రాకను గమనించి అగస్త్యుడు శిష్యసమేతంగా ఎదురువెళ్ళాడు.

ఈ) లంకలో రావణుడు మంత్రులతో సమావేశమయ్యాడు.

2. కింది అవరిచిత పద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి?

తివిరి యిసుమున తైలంబు దీయవచ్చు
దవిలి మృగతృష్ణలో నీరు ద్రావవచ్చు
తిరిగి కుందేటి కొమ్ము సాధింపవచ్చు
జేరి మూర్ఖుని మనసు రంజింపరాదు.

ప్రశ్నలు:- 1) ఇసుము నుంచి దేనిని తీయవచ్చు?

2) దేనిని సాధింపవచ్చు?

3) మృగత్నష్ణ అంటే ఏమిటి?

4) ఈ పద్యం ఆధారంగా ఒక ప్రశ్న రాయండి?

3. కింది అపరిచిత గద్యమును చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి? $1/2 \times 4=2$

దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ప్రముఖస్వాతంత్ర్యసమర యోధురాలుగా, సంఘ సేవకురాలుగా కీర్తిని పొందారు. ఆంధ్రమహిళాసభను స్థాపించిన వనితారత్నం. సాంఘిక దురాచార నిర్మూలనకు విశేషంగా కృషి చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేటును, భారతప్రభుత్వం నుంచి పద్మవిభూషణ్ వంటి సత్కారాలను పొందిన దుర్గాబాయ్ మహిళలకు స్ఫూర్తి ప్రదాత.

ప్రశ్నలు:-1) ఆంధ్రమహిళాసభను ఎవరు స్థాపించారు?

2) దుర్గాబాయ్ విశేషకృషి ఏమిటి?

3) దుర్గాబాయ్ ఎలా కీర్తిని పొందారు?

4) పై పేరా ఆధారంగా ఒకప్రశ్న తయారు చేయండి?

4. కింది వార్తను చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి? 1/2 × 4=2

పరీక్షలను ఒకపండుగలా వేడుకలా భావించాలి. ఒత్తిడిగా తీసుకోరాదు. అని మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఆదివారం ఆకాశవాణి మన్‌కీబాత్ (మనసులో మాట) కార్యక్రమంలో ఆయన విద్యార్థులు-పరీక్షలు గురించి 40 నిమిషాలు మాట్లాడారు. విద్యార్థులలో స్థైర్యాన్ని నింపారు. మెదడుకు విశ్రాంతినిస్తేనే అన్నీ గుర్తొస్తాయని అన్నారు.

ప్రశ్నలు:- 1) భారత ప్రధాన మంత్రి ఎవరు?

2) 'మన్ కీ బాత్' అంటే ఏమిటి?

3) దేని గురించి వారు 40 నిమిషాలు మాట్లాడారు?

4) పైపేరా ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి?

- వ్యక్తీకరణ-సృజనాత్మకత:-

అ) కింది ప్రశ్నలకు లఘుసమాధానాలు రాయండి.

1) లక్ష్మణుని పాత్ర స్వభావాన్ని తెలియజేయండి?

2) సీత జాడను కనుగొన్న హనుమంతుని గురించి ఏమితెలుసుకున్నావు?

ఆ) కింది ప్రశ్నకు 10లేక 12 వాక్యాలలో సమాధానం రాయండి.

3) సీతారామ కళ్యాణం గురించి రాయండి? (లేక) శ్రీరామ సుగ్రీవుల మైత్రిని గురించి వివరించండి?

ఇ) కింది వాటిలో రెండు ప్రశ్నలకు సమాధానం రాయండి.

4) మీ పాఠశాల సమస్యలను తీర్చమని కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారికి లేఖను రాయండి?

5) అడవులు-ప్రయోజనాలను గురించి వ్యాసమును రాయండి?

6) మద్యపాన నిషేదాన్ని గురించి తెలుపుతూ ఒక కరప్రతమును తయారు చేయండి?

తెలుగు ప్రశ్న పత్రం 2(ఎ)

## PART - B

(I) క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానాలను గుర్తించండి. $1/2 \times 20 = 10$

(1) చంపకవతి యను పట్టణము గలదు. (ఆధునిక వచనంలోకి మార్చండి) ( )

(అ) చంపకవతి అనే పట్టణముంది

(ఆ) చంపకవతి అనే పట్టణము గలదు

(ఇ) చంపకవతి యను పట్టణం లేదు

(ఈ) ఏదీ కాదు

(2) యివ్వీటి మీద నాగ్రహం దగునె?(ఆధునిక వచనంలోకి మార్చండి) ( )

(అ) ఇవ్వీటి మీద కోపం తగునె?

(ఆ) ఈవీటి మీద కోపమా?

(ఇ) ఈ పట్టణం మీద కోపం తగునా?

(ఈ) ఏదీకాదు

(3) రాముడు రావణున్ని చంపాడు.(దీనికి కర్మణి వాక్యం గుర్తించండి) ( )

(అ) రావణునిచే రాముడు చంపాడు

(ఆ) రామున్ని రావణుడు చంపాడు

(ఇ) రామునిచే రావణుడు చంపబడ్డాడు

(ఈ) ఏదీ కాదు

(4) నన్నయచే భారతం రాయబడింది. (దీనికి కర్తరి వాక్యంను గుర్తించండి) ( )

(అ) నన్నయ చే భారతాన్ని రాశాడు

(ఆ) నన్నయచే భారతం రాశాడు

(ఇ) భారతంచే నన్నయ రాశాడు

(ఈ) ఏదీకాదు

(5) ‘నేను పాటలు బాగా పాడుతాను’ అని రాము అన్నాడు. (పరోక్ష కథనం గుర్తించండి) ( )

(అ) తాను పాటలు బాగాపాడుతానని రాము అన్నాడు

(ఆ) తాను పాటలు పాడనన్నాడు

(ఇ) వారు పాటలు పాడలేరన్నాడు

(ఈ) ఏదీకాదు

(6) తనకు కోపమెక్కవనీ అంబేద్కర్ అన్నాడు. (ప్రత్యక్ష కథనం గుర్తించండి) ( )

(అ) నాకు దుఃఖమెక్కవనీ అంబేద్కర్ అన్నాడు

(ఆ) నాకు కోపమెక్కవ అని అంబేద్కర్ అన్నాడు

(ఇ) నాకు కోపంలేదని అతడు అన్నాడు

(ఈ) ఏదీకాదు

(7) ‘రాము పాటలు పాడుతున్నాడు’ (వ్యతిరేకార్థక వాక్యామును గుర్తించండి) ( )

(అ) రాము పాటలు పాడడంలేదు

(ఆ) రాము మాట్లాడుతున్నాడు

(ఇ) రాము పాటలు పాడడు

(ఈ) ఏదీకాదు

(8) అమ్మ నిద్రలేచి ముఖము కడుక్కుంది. (ఏ రకమైన వాక్యం?) ( )

(అ) సామాన్య వాక్యం

(ఆ) సంశ్లిష్ట వాక్యం

(ఇ) సంయుక్త వాక్యం

(ఈ) ఏదీకాదు

(9) సీత గుణవతి, సౌభాగ్యవతి. (ఏకమైన వాక్యము?) (      )

(అ) సంయుక్త వాక్యం

(ఆ) సామాన్య వాక్యం

(ఇ) సంశ్లిష్ట వాక్యం

(ఈ) ఏదీకాదు

(10) రైతులు కష్టపడినట్లయితే మంచిపంటలు పండిస్తాడు. (ఏ రకమైన వాక్యం?)

(      )

(అ) చేదర్ధకం

(ఆ) శత్రర్ధకం

(ఇ) అప్యర్ధకం

(ఈ) తుమున్నర్ధకం

(11) పరీక్షలపుడు మీరు సినిమా చూడవద్దు. (ఏ రకమైన వాక్యం?) (      )

(అ) సంభావనార్ధకం

(ఆ) నిషేదార్ధకం

(ఇ) చేదర్ధకం

(ఈ) ఏదీకాదు

(12) నీవు నిండు నూటేళ్ళు వర్ధిల్లు. (ఇది ఏ రకమైన వాక్యాం?) (      )

(అ) ప్రశ్నార్ధకం

(ఆ) ఆశ్చర్యార్ధకం

(ఇ) ఆశీరర్ధకం

(ఈ) ఏదీకాదు

(13) మీరులోనికి రావచ్చు.(ఇది ఏ రకమైన వాక్యం?) ( )

(అ) అనుమత్యర్థకం

(ఆ) ప్రశ్నార్థకం

(ఇ) సందేహార్థకం

(ఈ) ఏదీకాదు

(14) సీత కలెక్టరయిందా?(ఇది ఏ రకమైన వాక్యం?) ( )

(అ) ప్రశ్నార్థకం

(ఆ) సందేహార్థకం

(ఇ) హేత్వర్థకం

(ఈ) ఏదీకాదు

(15) క్రింది జాతీయాలను ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి? ( )

(అ) కనువిప్పు:

(ఆ) కాల ధర్మం:

(ఇ) సుగ్రీవాజ్ఞ:

(16) క్రింది పదాలతో వాక్య ప్రయోగం చేయండి? ( )

(అ) వన్నె చిన్నెల:

(ఆ) సత మతం:

(ఇ) రామ రాజ్యం: